క్లుప్తంగా

గజ్జలమ్మ దేవికి పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల: కుంటాల ఇలవేల్పు శ్రీగజ్జలమ్మ, ముత్యాలమ్మ, మహాలక్ష్మి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణతోపాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుతూ పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

నాయక్‌పోడ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం



ఎన్నికైన కమిటీ సభ్యులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవనంలో ఆదివారం ఆదివాసీ నాయక్‌పోడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా భీమేశ్వర్, సెక్రెటరీగా సతీశ్, ఉపాధ్యక్షుడిగా శివశంకర్, కార్యదర్శులుగా బాపయ్య, రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ సంఘ భవన నిర్మాణానికి, ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

40 మంది రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకులు

కుబీర్: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మండలకేంద్రంలో పాండురంగ సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 40 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పెండ్కర్ సంతోష్, డాక్టర్ ప్యాట ప్రణయ్, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీటీసీ వసంత్, బీజేపీ నాయకులు పి.గంగాధర్, దత్తాత్రి, గంగాశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సప్తాహం ప్రారంభం



పూజలు చేస్తున్న భక్తులు

బాసర: మండలకేంద్రంలోని శ్రీకృష్ణ ఆలయంలో ఆదివారం అఖండ హరినామ సప్తాహం వైభవంగా ప్రారంభమైంది. ఈనెల 19 వరకు కార్యక్రమం కొనసాగుతుందని అర్చకులు భూమానంద యాదవ్ మహరాజ్ తెలిపారు. మొదటిరోజు స్వామివారికి అభిషేకం, అర్చన, హారతి, నివేదన పుష్పార్చన తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. నాందేడ్ జిల్లాకు చెందిన రాందేవ్ మహరాజ్ గీత పారాయణం, సప్తాహం గురించి వివరించారు. సమీప గ్రామాలకు చెందిన వారితోపాటు మహారాష్ట్రలోని భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన సభ్యులతో జిల్లా నాయకులు

మామడ: మండలకేంద్రంలోని రైతువేదికలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి(మాల) మామడ మండల కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, వెంకటస్వామి, పురుషోత్తం, గంగన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రత్నయ్య, గంగాధర్, సుధాకర్, చిన్నసాయన్న, అధ్యక్షుడిగా దేవోల్ల మధు, ఉపాధ్యక్షులుగా కాల్వ అశోక్, బామిని రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, కోశాధికారిగా మెట్టు సుధాకర్, సభ్యులుగా పలువురు ఎన్నికయ్యారు.

ఆవిర్భావ వేడుకలు



శివాజీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న హిందూ వాహిని నాయకులు

భైంసాటౌన్: పట్టణంలోని శివాజీచౌక్‌లో ఆదివారం హిందూవాహిని 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీచౌక్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ మాజీ పట్టణాధ్యక్షుడు బాలాజీ సూత్రావే, హిందూవాహిని నాయకులు చింతపండు మహేశ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



బాసర బస్టాండ్ వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



భైంసారూరల్ : ఇలేగాం గ్రామంలో..



తానూరు : భోసిలో..



మామడ మండలంలోని పొన్కల్‌లో..

వివేకానందుడి బాటలో నడవాలి

యువత వివేకానందుడి బోధనలను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. వివేకానందుడి జయంతి పురస్కరించుకొని ఆదివారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భైంసాలోని వివేకానంద చౌక్‌లోని వివేకానందుడి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేశారు. నిర్మల్‌లో వివేకానందుడి విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, అధికారులు నివాళులర్పి ంచారు. యువజన సంఘాల సభ్యులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భైంసాలోని వివేకానందచౌక్‌లో నివాళులర్పిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, నాయకులు



నిర్మల్‌లో పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, పక్కన డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి



కుభీర్‌లోని వివేకానందుడి విగ్రహం ఎదుట..



కుంటాల: విఠాపూర్‌లో..



నిర్మల్‌లోని కావేరి గ్రంథాలయంలో..



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

గోదాదేవి రంగనాథుల కల్యాణం

ఖానాపూర్: పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న శ్రీగోదా గోష్టి భవనంలో ఆదివారం గోదాదేవిరంగనాథుల కల్యాణం కనుల పండువగా సాగింది. వేదపండితులు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో విష్వక్సేన, పుణ్యాహవచనం, రక్షాబంధనం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి

ముధోల్: గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని గైనకాలజిస్టు డాక్టర్ పద్మావతి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఆరోగ్య జాగ్రత్తలపై గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా గైనకాలజిస్టు డాక్టర్ పద్మావతి.. 34 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఆశవర్కర్లు సుజాత, రమా, తదితరులున్నారు.

వివాహితను కాపాడిన పోలీసులు

నిర్మల్‌టౌన్: కుటుంబకలహాలతో ఆత్మహత్యకు యత్నించిన ఓ వివాహితను బ్లూకోర్టు సిబ్బంది కాపాడిన ఘటన ఆదివారం జిల్లాకేంద్రంలో చోటు చేసుకుంది. చనిపోతానని ఇంటి నుంచి వివాహిత వెళ్లగా కుటుంబసభ్యులు డయల్ 100కు సమాచారం ఇచ్చారు. బ్లూకోర్టు సిబ్బంది గణేష్, తిలక్ పలుచోట్ల వెతుకుతూ కంచెరోని చెరువు వద్దకు వెళ్లారు. అక్కడే ఉన్న సదరు వివాహితను కాపాడారు. వారి కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి ఆమెను ఇంటికి పంపించారు. ఈసందర్భంగా ఎస్పీ జానకి షర్మిల బ్లూకోర్టు సిబ్బందిని అభినందించారు.

పతంగుల పండగ



పతంగితో బాలుడు



జిల్లాకేంద్రంలోని పింజరిగుట్టలో పతంగులు కొంటున్న యువకులు

- కొనుగోలుకు చిన్నారులు, యువత ఆసక్తి
- మార్కెట్‌లో తీరొక్క గాలిపటాలు

నిర్మల్‌చైన్‌గేట్: సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ. పగలే తారలు దిగివచ్చినట్లు.. నింగికి నిచ్చెన వేసినట్లుగా ఎగిరే రంగుల పతంగులు కనువిందు చేస్తాయి. చిన్నా, పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తూ ఆనందంగా గడుపుతారు. ప్రతిసారిలాగే.. ఈఏడాది కూడా అందమైన పతంగులు మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ రంగురంగుల పతంగులు ఎగురవేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో నిర్మల్‌లోని పతంగుల దుకాణాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి.

పలు రంగులు, తీరొక్క ఆకృతుల్లో..

జిల్లా కేంద్రంలోని మార్కెట్‌లో పలు రంగులు, తీరొక్క ఆకృతుల్లో పతంగులు దర్శనమిస్తున్నాయి. సినీనటులు, కార్టూన్లు, రాజకీయ నాయకులు, క్రీడాకారుల చిత్రాలు, చార్మినార్, సీతాకోకచిలుకల బొమ్మలున్న పతంగులు ఎక్కువ అమ్ముడు పోతున్నట్లు కొనుగోలుదారులు పేర్కొంటున్నారు. చిన్నారుల కోసం ఫిష్‌కటింగ్, చోటాభీమ్, బెంటెన్, యాంగ్రీ బర్డ్స్ డోరెమాన్, బాహుబలి వంటి గాలిపటా లు అందుబా టులోకి వచ్చా యి. అన్నివర్గాల ప్రజలకు అనుగుణమైన ధరల్లో పతంగులు లభ్యమవుతున్నా యి.

పతంగుల పరిమాణం, నాణ్యత, రంగులను బట్టి రూ 5 నుంచి రూ.100 వరకు విలువైన గాలిపటాలు, రూ 20 నుంచి రూ.300 వరకు మాంజాలు లభ్యమవుతున్నాయి.



పతంగులతో యువకులు

అలరించిన ముగ్గుల పోటీ



సోన్ : విజేతలతో కాంగ్రెస్ నాయకులు

సోన్: మన సంస్కృతీ, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ నాయకులు.. ఇందిరమ్మ ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన పలువురికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు అంబేకర్ ప్రసాద్ సొంత ఖర్చులతో బహుమతులు అందించారు. ప్రథమస్థానంలో నిలిచిన మహతికి రూ.మూడు వేలు, ద్వితీయస్థానంలో పల్లికొండ రాణికి రూ.రెండు వేలు, తృతీయ స్థానంలో నిలిచిన శ్రీనిజకు రూ. వెయ్యి చెక్కుతోపాటు 12 మందికి ప్రోత్సాహక బహుమతులకు అందించారు. అనంతరం అతిథులు, కాంగ్రెస్ నాయకులను శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, ఒడ్నం రాజేశ్వర్, మాజీ సర్పంచులు మొయినుద్దీన్, రాజనర్సింహారెడ్డి, లింగన్న, కాంతయ్య హైమద్, రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది, దేవిప్రియ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



భైంసా పట్టణంలో బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

భైంసాటౌన్: పట్టణంలోని నర్సింహానగర్‌లో ఉన్న నర్సింహా కల్యాణ మండపంలో గణేశ్‌నగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మూడు విభాగాల్లో ప్రథమ(రూ.2వేలు), ద్వితీయ(రూ.1500) స్థానాల్లో విజేతలుగా నిలిచిన ఆరుగురికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తూమోల్ల దత్తాత్రి, మహిళా శక్తి జిల్లా అధ్యక్షురాలు సత్యపు వరలక్ష్మి, వీహెచ్‌పీ మాతృశక్తి అధ్యక్షురాలు పంచపూల, ఆ సంఘం గణేశ్‌నగర్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సలహాసభ్యులు గోపాల్, నాగనాథ్, సభ్యులు శివ, ప్రవీణ్, గణపతి పాల్గొన్నారు.

సహకార సంఘాలను బలోపేతం చేయాలి

నిర్మల్‌టౌన్: సహకార సంఘాలను బలోపేతం చేయాలని విశ్వ హిందూ పరిషత్ విభాగ్ ధర్మచార్య సంపర్క్ ప్రముఖ్ పతికే రాజేందర్ అన్నారు. ఫ్యాన్ ఇండియా సంస్థ సహకార భారతి 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని లోకమాన్య సహకార సంఘం నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ సహకార వాదాన్ని భారతీయులు అలవాటు చేసుకోవాలన్నారు. సహకారం ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార భారతి రాష్ట్ర సంఘటన ప్రముఖ్ పొన్నల యాదగిరి, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచలక్ నూకల విజ యకుమార్, లోకమాన్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు శివరాం, కార్యదర్శి మహాజన్ సతీశ్‌కుమార్, జిల్లా కోశాధికారి భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పతికే రాజేందర్

క్రికెట్ పోటీలు ప్రారంభం

కుంటాల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని అందాకూర్‌లో ఆదివారం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. గ్రామ యువకులు జట్లుగా విడిపోయి పోటీల్లో పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామంలో క్రికెట్ పోటీలను మామడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాదవ్ రవి కిరణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సురేశ్, వెంకట్‌రావు పటేల్, హన్మాండ్లు, సాయన్న, చంద్రకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షఫీఉల్లాఖాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపీపీ ఎజాజ్ ఉద్దీన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రావుల గంగారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు నారాయణ్, నాయకులు రమేశ్, శ్రీనివాస్, మోహన్, జంబుల సాయిప్రసాద్, సాయినాథ్, జీవన్, మక్దూం, భూమేశ్ ఉన్నారు.



నర్సాపూర్(జి) : పోటీలు ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై భాస్కరాచారి

కుంటాల: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై సీహెచ్ భాస్కరాచా రి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివా రం మండలంలోని కల్లూరులో రోడ్డు భద్రత నిబంధనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఏఎస్సై జీవన్‌రావు, సిబ్బంది, ఉన్నారు.

చదువుతోనే గౌరవం, గుర్తింపు

భైంసాటౌన్: చదువుతోనే ఉన్నత స్థానాలు చేరుకుంటామని.. తద్వారా సమాజంలో గౌరవం, గుర్తింపు పొందుతామని మున్నూరుకాపు మిత్రమండలి నాయకులు అన్నారు. ఇటీవల జిల్లాలో ప్రభుత్వ కొలువులు సాధించిన 15 మంది మున్నూరుకాపు కులస్తులను ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వర్తించి సమాజంలో మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మిత్రమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, శంకర్, భైంసా నాయకులు గాలి రవి, గజ్జారాం, పీఆ ర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ బి. గంగాధర్, బీజేపీ నాయకుడు తాడేవార్ సాయినాథ్, డాక్టర్ రజనీకాంత్, మున్నూరుకాపు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు సాధించినవారితో మున్నూరుకాపు మిత్రమండలి సభ్యులు

శిక్షణ సర్టిఫికెట్లు ప్రదానం

ఖానాపూర్: నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వారం రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకు ఆదివారం సర్టిఫికెట్లను అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేషనల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యానాయక్, శాసనసభ్యులు జయవీర్ ముఖ్య అతిథులుగా హాజరై పలు అంశాలు వివరించారు. గిరిజనుల సంక్షేమానికి చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నిర్మల్ జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవింద్‌నాయక్, ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు రాజేశ్వర్, ఆనంద్, వసంత్‌రావు, తదితరులకు సర్టిఫికెట్లు అందుకున్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న జిల్లా నాయకులు

వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సభ్యులు

ఖానాపూర్: పట్టణంలోని వీ రాంజనేయ శివసాయి సమాజ్ ఆలయ 28వ వార్షికోత్సవానికి రావాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు ఆహ్వానం అందజేశారు. ఉ ట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 1వరకు జరిగే వార్షికోత్సవానికి హాజరవాలని కోరారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. చివరిరోజు మహా అన్నదానానికి 40 క్వింటాళ్ల బియ్యం అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అర్చకులు రామోజుల రామకృష్ణశర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్, కమిటీ సభ్యులు ఉన్నారు.